# ట్రినిటీ హైస్కూల్ కిడ్స్ జోన్‌లో ఘనంగా ఇంద్రధనస్సు డే వేడుకలు





**తొలి అక్షరం/చౌటుప్పల్, జూలై 25:** చౌటుప్పల్ మున్సిపాలిటీ పరిధిలోని ట్రినిటీ హైస్కూల్ కిడ్స్ జోన్‌లో శనివారం ఇంద్రధనస్సు (రెయిన్‌బో) డే వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని ట్రినిటీ హైస్కూల్ డైరెక్టర్ & ప్రిన్సిపాల్ డాక్టర్ ఉజ్జిని మంజుల ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా డాక్టర్ ఉజ్జిని మంజుల మాట్లాడుతూ ప్రపంచంలోని వివిధ రంగుల ప్రాముఖ్యతను చిన్నారులకు వివరించారు. వివిధ రంగుల పండ్లు, కూరగాయలు, వస్త్రాలు తదితర వస్తువులను ప్రదర్శిస్తూ వాటి ద్వారా పిల్లలు రంగులను సులభంగా గుర్తించగలరని తెలిపారు. ఇటువంటి కార్యక్రమాలు చిన్నారుల్లో సృజనాత్మకత, పరిశీలనా శక్తి, మేధాశక్తి పెంపొందించడంలో ఎంతో దోహదపడతాయని అన్నారు. విద్యార్థులు రంగురంగుల దుస్తుల్లో పాల్గొని వివిధ ప్రదర్శనల ద్వారా అందరినీ ఆకట్టుకున్నారు. కార్యక్రమం ఉత్సాహభరిత వాతావరణంలో సాగింది. ఈ కార్యక్రమంలో స్కూల్ చైర్మన్ కేవీబీ కృష్ణారావు, ఉపాధ్యాయులు భార్గవి, స్వరూప, వనజ, పూజారెడ్డి, మౌనిక, కరుణ, ఇందిరా, దివ్యరెడ్డి, మౌనిక, శైలజ, మమత, వాణి, వ్యాయామ ఉపాధ్యాయురాలు సరూప, అరుణ తదితరులు పాల్గొన్నారు.

# హామీల అమలులో కాంగ్రెస్ ప్రభుత్వం ఘోర వైఫల్యం

### - రాష్ట్రాన్ని అప్పుల ఊబిలోకి నెట్టింది: ఢిల్లీ మాధవరెడ్డి





**తొలి అక్షరం/చౌటుప్పల్, జూలై 25:** ప్రజలకు ఎన్నో హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం వాటిని అమలు చేయడంలో పూర్తిగా విఫలమైందని, రాష్ట్రాన్ని అప్పుల కూపంలోకి నెట్టిందని చౌటుప్పల్ బీఆర్ఎస్ సీనియర్ నాయకులు ఢిల్లీ మాధవరెడ్డి తీవ్ర విమర్శలు చేశారు. ఆయన మాట్లాడుతూ, ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీ ప్రకటించిన ఆరు గ్యారంటీలు, ఇతర హామీలను ఇప్పటికీ పూర్తిస్థాయిలో అమలు చేయలేక ప్రజలను తీవ్ర నిరాశకు గురి చేసిందన్నారు. సంక్షేమం, అభివృద్ధి పేరుతో ప్రజలకు ఇచ్చిన హామీలు కేవలం మాటలకే పరిమితమయ్యాయని విమర్శించారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితిని గాడిలో పెట్టాల్సిన ప్రభుత్వం అనాలోచిత నిర్ణయాలతో అప్పులను మరింత పెంచి తెలంగాణ భవిష్యత్తును సంక్షోభంలోకి నెట్టిందని ఆరోపించారు. రైతులు, మహిళలు, యువత, నిరుద్యోగులు, ఉద్యోగులు సహా అన్ని వర్గాల ప్రజలు కాంగ్రెస్ పాలనతో తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారని అన్నారు. ప్రజలకు ఇచ్చిన ప్రతి హామీని వెంటనే అమలు చేసి, రాష్ట్ర అభివృద్ధిపై ప్రభుత్వం దృష్టి సారించాలని ఢిల్లీ మాధవరెడ్డి డిమాండ్ చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజల విశ్వాసాన్ని నిలబెట్టుకునేలా పారదర్శకంగా పాలన సాగించాలని సూచించారు.

# ప్రభుత్వ భూమిని (చెరువు శిఖం) తిరిగి స్వాధీనం చేసుకోవాలని ఎమ్మార్వోకి వినతి

### • రేకుల షెడ్డును తొలగించి సీసీ రోడ్డు నిర్మించాలని పంచాయతీ సెక్రెటరీ వినతి పత్రం



**తొలి అక్షరం/రామన్నపేట జూలై 25:** రామన్నపేట మండలం నీర్నంల గ్రామానికి చెందిన మాజీ వార్డ్ మెంబర్ సుర్వి. సతీష్ పదో వార్డులో తన ఇంటి ముందల రేకుల షెడ్డు అక్రమంగా నిర్మించి బాటసారిలకు ఇబ్బంది కలుగ చేయుచున్నాడు. గ్రామంలో పోలుకమ్మ చెరువు వద్ద చెరువు శిఖం భూమి ఇదే వ్యక్తి సుమారు రెండు ఎకరాలకు పైగా ఆక్రమించుకోవడం జరిగినది. రీ సర్వే చేయించి చెరువు శిఖం భూమిని ఆక్రమించిన వ్యక్తులపై చట్టపరమైన చర్యలు తీసుకొని తిరిగి ప్రభుత్వ భూములను స్వాధీనం చేసుకోవాలని రామన్నపేట ఎమ్మార్వో లాల్ బహదూర్ శాస్త్రి కి వినతి పత్రం అందించిన తొలి అక్షరం రిపోర్టర్ నోముల శంకర్. రామన్నపేట ఎమ్మార్వో. లాల్ బహదూర్ శాస్త్రి సంబంధిత ఇరిగేషన్ అధికారులకు రెవెన్యూ అధికారులకు పరిశీలించి ప్రభుత్వ భూమి సర్వే చేయించి నిజమని తేలితే తిరిగి స్వాధీనం చేసుకోవాలని రెవిన్యూ ఇరిగేషన్ అధికారులకు ఆదేశాలు ఇవ్వడం జరిగినది. గ్రామపంచాయతీ సెక్రటరీ మిరియాల లక్ష్మి వివరణ. గ్రామంలో రోడ్లను ఆక్రమించి అక్రమ నిర్మాణాలు చేసిన వారిని గుర్తించి వారికి నోటీసులు అందించి ప్రజలకు ఇబ్బంది కలగకుండా వాటిని తొలగిస్తామని సీసీ రోడ్డు అండర్ గ్రౌండ్ డ్రైనేజీలను నిర్మిస్తామని తెలపడం జరిగింది.

# చౌటుప్పల్‌లో అక్రమంగా పశువుల తరలింపు అడ్డుకున్న పోలీసులు 10 పశువులతో లారీ స్వాధీనం



**తొలి అక్షరం/చౌటుప్పల్, జూలై 25:** చౌటుప్పల్ పోలీస్ స్టేషన్ ఎస్‌హెచ్ఓ ఆదేశాల మేరకు హెడ్ కానిస్టేబుల్ నరేష్, శ్రీహరి పెట్రో మొబైల్-2 విధులు నిర్వహిస్తుండగా, అక్రమంగా పశువులను తరలిస్తున్నారనే సమాచారం అందింది. వెంటనే తూప్రాన్‌పేట్ రోడ్డుపై వాహనాల తనిఖీలు చేపట్టారు. ఈ క్రమంలో TG12U4443 నంబర్ గల అశోక్ లేలాండ్ మినీ వాహనాన్ని తనిఖీ చేయగా, అందులో మొత్తం 10 పశువులు (4 ఆవులు, 6 ఎద్దులు) ఉన్నట్లు గుర్తించారు. వాహనం డ్రైవర్‌ను విచారించగా, అతని పేరు మొహమ్మద్ అలీ (26), తండ్రి ఇసాక్, బహదూర్‌పుర, హైదరాబాద్ నివాసి అని తెలిపాడు. వాహనం యజమాని మొహమ్మద్ యూసఫ్ (28), తండ్రి సమ్మి ఉద్దీన్, బహదూర్‌పుర, హైదరాబాద్ అని వెల్లడించాడు. కోదాడ పశువుల సంతలో పశువులను కొనుగోలు చేసి హైదరాబాద్‌కు తరలిస్తున్నట్లు పోలీసులకు తెలిపాడు. ఈ ఘటనపై చౌటుప్పల్ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించినట్లు చౌటుప్పల్ ఇన్‌స్పెక్టర్ ఆఫ్ పోలీస్ జి. మన్మధ కుమార్ తెలిపారు.

# బొంగు ప్రసాద్ గౌడ్‌ను పరామర్శించిన పలువురు ప్రముఖులు



**తొలి అక్షరం/చౌటుప్పల్, జూలై 25:** బ్లూ ఇండియా పార్టీ అధ్యక్షులు బొంగు ప్రసాద్ గౌడ్ తండ్రి, ప్రముఖ ఆర్టీసీ రిటైర్డ్ డ్రైవర్ బొంగు నరసింహులు గౌడ్ ఇటీవల అనారోగ్యంతో మరణించిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో శనివారం ఉదయం నల్లగొండ జిల్లా చౌటుప్పల్ మండలం చిన్నకొండూరులోని ఆయన స్వగృహానికి పలువురు ప్రముఖులు చేరుకుని బొంగు ప్రసాద్ గౌడ్‌ను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. ఈ సందర్భంగా బొంగు నరసింహులు గౌడ్ చిత్రపటానికి పుష్పాంజలి ఘటించి ఘనంగా నివాళులర్పించారు. పరామర్శించిన వారిలో మన ఆలోచన సాధన సమితి అధ్యక్షులు కటకం నరసింహారావు, మాస్ నాయకులు దేవేందర్, సోషల్ జస్టిస్ పార్టీ ఆఫ్ ఇండియా అధ్యక్షులు చామకూర రాజు, తెలంగాణ రాష్ట్ర ఇన్‌చార్జ్ కే.వి. గౌడ్ పాల్గొన్నారు. అలాగే రజక సంఘం నాయకులు ఎలుకరాజు సుధాకర్, గౌడ సంఘం నాయకులు చెరుకు రమేష్ గౌడ్, పద్మశాలి సంఘం నాయకులు దోర్నాల గజేందర్ తదితరులు బొంగు ప్రసాద్ గౌడ్‌ను పరామర్శించి కుటుంబ సభ్యులకు తమ ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు.

# విద్యార్థుల ఉద్యమానికి విజయం

### - కేంద్ర ప్రభుత్వం సీజేపీ ఒప్పందం ప్రజాస్వామ్య విజయానికి నిదర్శనం మాజీ జడ్పీటీసీ తాండ్ర విశాల శ్రవణ్



**తొలి అక్షరం/షాద్ నగర్, జూలై 25:** విద్యార్థుల ఉద్యమం నేపథ్యంలో కేంద్ర ప్రభుత్వం సీజేపీ తో చర్చలు జరిపి ఒప్పందానికి రావడం ప్రజాస్వామ్య విజయానికి నిదర్శనమని తాండ్ర విశాల శ్రవణ్ రెడ్డి అన్నారు. ప్రజా సమస్యలను ప్రారంభం నుంచే చర్చల ద్వారా పరిష్కరించి ఉంటే దేశవ్యాప్తంగా నెలకొన్న ఉద్రిక్త పరిస్థితులు, ఆందోళనలను నివారించగలిగేవారని పేర్కొన్నారు. ప్రజల గొంతును అణిచివేయడం, నిరసనలను నిర్లక్ష్యం చేయడం ప్రజాస్వామ్య స్ఫూర్తికి విరుద్ధమని, సంభాషణ ద్వారా సమస్యలకు పరిష్కారం చూపడమే ప్రజాస్వామ్యానికి బలమని అన్నారు. ఆలస్యమైనా కేంద్ర ప్రభుత్వం చర్చలకు ముందుకు వచ్చి సీజేపీతో ఒప్పందం చేసుకోవడం సానుకూల పరిణామమని తెలిపారు. అయితే ఒప్పందంలో కేంద్ర ప్రభుత్వం ఇచ్చిన ప్రతి హామీని చిత్తశుద్ధితో, నిర్దిష్ట కాలవ్యవధిలో అమలు చేయాల్సిన బాధ్యత కేంద్ర ప్రభుత్వంపైనే ఉందని స్పష్టం చేశారు. ప్రజల విశ్వాసాన్ని నిలబెట్టుకునేలా హామీలను త్వరితగతిన అమలు చేయాలని కోరారు. దేశంలో ప్రజాస్వామ్యాన్ని మరింత బలోపేతం చేయాలంటే ప్రజల గొంతును వినడం, చర్చలకు ప్రాధాన్యం ఇవ్వడం, రాజ్యాంగ స్ఫూర్తిని గౌరవించడం ప్రభుత్వాల బాధ్యత అని అన్నారు. కాంగ్రెస్ పార్టీ ఎల్లప్పుడూ ప్రజల హక్కులు, రాజ్యాంగ పరిరక్షణ, శాంతియుత ప్రజాస్వామ్య ఉద్యమాలకు అండగా నిలుస్తుందని తాండ్ర విశాల శ్రవణ్ రెడ్డి తెలిపారు.

# దేశ యువత సాధించిన చారిత్రక విజయం..

### కేంద్ర మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేయడాన్ని స్వాగతిస్తున్నాం: మూడవాత్ రాంబల్ నాయక్

### ప్రజలు తలుచుకుంటే ఏదైనా సాధించవచ్చని రుజువైంది..

### విద్యార్థుల మహా ఉద్యమానికి లంబాడి హక్కుల పోరాట సమితి సెల్యూట్..



**తొలి అక్షరం/షాద్ నగర్, జూలై 25:** దేశ యువత చేపట్టిన పోరాట ఫలితంగానే కేంద్ర ప్రభుత్వం దిగివచ్చిందని, నీట్ పేపర్ లీకేజీకి బాధ్యత వహిస్తూ కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేయడం ప్రజాస్వామ్య విజయం అని లంబాడి హక్కుల పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షులు మూడవాత్ రాంబల్ నాయక్ పేర్కొన్నారు. ఈ మేరకు లంబాడి హక్కుల పోరాట సమితి రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో ఒక ప్రకటన విడుదల చేశారు. ఈ సందర్భంగా రాంబల్ నాయక్ మాట్లాడుతూ.. విద్యార్థులు, యువత తలుచుకుంటే ఏ ప్రభుత్వమైనా తలవంచక తప్పదని ఈ ఘటన ద్వారా మరోసారి రుజువయిందన్నారు. ఏ ప్రభుత్వమైనా విద్యార్థుల భవిష్యత్తుతో చెలగాటమాడితే ఇదే గతి పడుతుందని ఆయన హెచ్చరించారు. విద్యా రంగంలో సమూల సంస్కరణలు తీసుకురావాలని, భవిష్యత్తులో ఇలాంటి ప్రవేశ పరీక్షలలో అక్రమాలు జరగకుండా కేంద్ర ప్రభుత్వం పూర్తి బాధ్యత వహించాలని డిమాండ్ చేశారు. దేశ భవిష్యత్తు కోసం యువతే ప్రధాన పాత్ర పోషించాలని, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఎలాంటి ప్రజా వ్యతిరేక విధానాలకు పాల్పడినా యువత తిరగబడటం ఖాయమని లంబాడి హక్కుల పోరాట సమితి స్పష్టం చేసింది. విద్యార్థుల మహా ఉద్యమ పోరాట స్ఫూర్తిని అభినందిస్తూ, ఇది ప్రతి ఒక్క యువకుడి విజయం అని సమితి రాష్ట్ర కమిటీ అభివర్ణించింది.

# విద్యార్థుల ఉద్యమం అభినందనీయం

### - మీర్జా ఇనాయాత్ బేగ్ కాంగ్రెస్ పార్టీ మండల యువ నాయకులు



**తొలి అక్షరం/రామన్నపేట జూలై 25:** రామన్నపేట మండల యువజన కాంగ్రెస్ పార్టీ యువజన నాయకులు మీర్జా ఇనాయాత్ బేగ్ పత్రికా సమావేశంలో మాట్లాడుతూ విద్యార్థుల గొంతును నిర్లక్ష్యం చేయడం లేదా బాల ప్రయోగంతో అణచివేయడం కాదు వారి సమస్యలను వినడం ప్రభుత్వాల బాధ్యత భారత దేశ బలం దాని ఐక్యతతో ప్రజాస్వామ్య విలువల్లో ఉంది. ప్రజల ఆందోళనలను గౌరవించి బాధ్యతా యుతంగా స్పందించాలి. శాంతియుత స్వరాలను అణిచివేసే ప్రయత్నాలు మార్పు కోసం ప్రజల సంకల్పాన్ని మరింత బలపరుస్తాయని నిదర్శనమే విద్యార్థుల పోరాటం వలన కేంద్ర ప్రభుత్వం విద్యాశాఖ మంత్రి తో రాజీనామా చేయించడం.

# బంజరపల్లి కాంగ్రెస్ పార్టీ నూతన అధ్యక్షునిగా పొన్నాల స్వామి



**తొలి అక్షరం /నెక్కొండ జూలై 25:** వరంగల్ జిల్లా నెక్కొండ మండల కేంద్రంలోని బంజరపల్లి కాంగ్రెస్ పార్టీ నూతన యూత్ అధ్యక్షులు గా పొన్నాల స్వామి,గ్రామ పార్టీ అధ్యక్షుడు ఎర్ర రాజు, జనగాం వెంకటేశ్వర్లు,సీనియర్ నాయకుడు తీర్నాల్ ముసుకు ప్రతాప్, సుమన్ కాటూరి రవి, మంద ఉప్పస్వామి, గూడ మల్ రెడ్డి గ్రామ పార్టీ కాంగ్రెస్ శ్రేణులు పాల్గొన్నారు.

# రోడ్డు వెడల్పు అనంతరం మధ్యలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహాన్ని ఏర్పాటు చేయాలి

### - మాజీ ఎమ్మెల్యే వై. అంజయ్య యాదవ్



**తొలి అక్షరం/షాద్ నగర్, జులై 25:** షాద్ నగర్ పట్టణ అభివృద్ధికి అన్ని వర్గాల ప్రజలు సహకరించవలసిన అవసరం ఉందని మాజీ ఎమ్మెల్యే వై. అంజయ్య యాదవ్ అభిప్రాయ పడ్డారు. ఎప్పుడైతే రోడ్ల వెడల్పు, రవాణా వ్యవస్థ బలోపేతం అవుతుందో ఆ ప్రాంతం ఆర్థికంగా అభివృద్ధి చెందినందుకు అవకాశాలు ఉంటాయనే విషయాన్ని గ్రహించాలని కోరారు. బీముఖ్యంగా షాద్ నగర్ చౌరస్తా విస్తరణ అభివృద్ధి కోసం గత ప్రభుత్వంలోనే నిధులు మంజూరు చేసినప్పటికీ వివిధ కారణాల చేత రోడ్డు విస్తరణ పనులు జరగలేదని గుర్తు చేశారు. ఇటీవల కాలంలో రోడ్డు విస్తరణ పనులు చేస్తామని వెలువడుతున్న వార్తలు నేపథ్యంలో డాక్టర్ బి. ఆర్ అంబేద్కర్ విగ్రహాన్ని రోడ్డు విస్తరణ చేపట్టిన అనంతరం సర్కిల్ (మద్యన)ఏర్పాటు చేయాలని అభిప్రాయపడ్డారు. స్థానికుల, పట్టణ వ్యాపారుల అభిప్రాయాల మేరకు వీలైనంత ఎక్కువగా రోడ్డు విస్తరణ చేస్తే సౌలభ్యంగా ఉంటుందని సూచించారు. రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహ ఏర్పాటుపై ప్రభుత్వంతోపాటు ప్రజా ప్రతినిధులు ప్రత్యేక శ్రద్ధ చూపవలసిన అవసరం ఉందని అభిప్రాయపడ్డారు.

# మాజీ ఎమ్మెల్యే పట్నం నరేందర్ రెడ్డి మాతృమూర్తి అకాల మరణం

### - దిగ్భ్రాంతి వ్యక్తం చేసిన ఉమ్మడి పాలమూరు బీఆర్ఎస్ నేతలు



**తొలి అక్షరం/షాద్ నగర్, జులై 25:** మాజీ ఎమ్మెల్యే పట్నం నరేందర్ రెడ్డి మాతృమూర్తి పట్నం రుక్కమ్మ అకాల మరణం పట్ల ఉమ్మడి పాలమూరు జిల్లా బీఆర్ఎస్ నాయకులు మరియు మాజీ మంత్రులు సబితా ఇంద్రారెడ్డి,శ్రీనివాస్ గౌడ్,లక్ష్మా రెడ్డి,ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి, మాజీ ఎంపీ మన్నె శ్రీనివాస్ రెడ్డి,మాజీ ఎమ్మెల్యేలు ఆల వెంకటేష్ రెడ్డి,రామ్ మోహన్ రెడ్డి,రాజేంద్రనగర్ ఇంచార్జ్ పట్లోల్ల కార్తీక్ రెడ్డి తదితరులు తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. షాబాద్ లోని పట్నం రుక్కమ్మ పార్థివ దేహానికి పూల మాల వేసి సంఘీభావం వ్యక్తం చేశారు. ఈ విషాద సమయంలో పట్నం నరేందర్ రెడ్డి,మహేందర్ రెడ్డి మరియు అవినాష్ రెడ్డి కుటుంబ సభ్యులకు తమ ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తూ,ఆ కుటుంబానికి భగవంతుడు మనోధైర్యాన్ని ప్రసాదించాలని ప్రార్థించారు. ఈ క్లిష్ట సమయంలో పట్నం కుటుంబానికి తాము అండగా ఉంటామని బీఆర్ఎస్ నాయకులు పేర్కొన్నారు.

